826) శంకరాభరణం

ప॥ పొదలె నిండు కళల పున్నమి నేడు। అదను దప్పక జాజ రాడుదువు రావయ్యా॥

చ॥ జలజాక్షి మోమునను చంద్రోదయమాయ। నెలకొన్న నవ్వుల వెన్నెల గాసెను।
కలికి కన్నుల నల్ల కలువలు వికసించె। అలరి యీకెతో జాజ రాడుదువు రావయ్యా॥

చ॥ యెనసి జవ్వనమున నేతెంచె వసంతకాల। మొనరి మోవి చిగురు లుప్పతిల్లెను।
గొనకొన్న తురుమున కూడె తుమ్మిదమూక। అనుమానించక జాజ రాడుదువు రావయ్యా॥

చ॥ కుంకుమ చెమట చను కొప్పెరల నిండుకొనె। కొంకక గోళ్ళే బుజ్జటకొమ్ము లాయెను।

******************************************************************************



లంకెలై శ్రీవేంకటేశ లలనతో కూడితివి। అంకెల నేపొద్దూ జాజ రాడుదువు రావయ్యా॥